గిరిజనులకు తప్పని తాగునీటికష్టాలు

వానకాలంలోనూ గిరిజనులకు నీటి కష్టాలు తప్పలేదు. పది హేను రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం మెడుకుంద్యా తండాలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కిలో మీటరు దూరంలోని చెరువు నుంచి తాగేందుకు నీటిని తెచ్చుకుంటున్నారు. చెరువు నీటిని వాడటం వల్ల పిల్ల లకు వాంతులు, విరేచనాలు, విషజ్వరాలు సోకుతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు.
– వట్‌పల్లి

పట్టాల మధ్యలో మృత్యుంజయురాలు

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండ లంలోని ఓ తండాకు చెందిన గిరిజన మహిళ ఆదివారం సాయంత్రం పనులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నది. నవంద్గి (బషీరాబాద్) రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా.. వేగంగా గూడ్స్ రైలు దూసుకొచ్చింది. దీంతో గమనించిన ఆమె ధైర్యం చేసి పట్టాల మధ్యలో పడుకున్నది. రైలు వెళ్లిపోయాక పైకి లేచింది. దీంతో అక్కడ ఉన్న వారు ఆమె ధైర్యాన్ని మెచ్చుకున్నారు.
– బషీరాబాద్

మాట్లాడుతున్న బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెంచాలి

బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

చిక్కడపల్లి, ఆగస్టు 25 : మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఆది వారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.వెయ్యి వేతనం 3వేలకు పెంచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో వంట కార్మి కలకు 10వేలు ఇస్తామని మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న రేవంత్‌రెడ్డి అమలుచేయ కుండా మోసగించారని మండిపడ్డారు. ధర్నాకు మల్కాజిగిరి ఎంపీ ఈటల మద్దతు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు హన్మాండ్లుచారి, ప్రధాన కార్యదర్శి బాబాయి, భా రతి, సంతోష, మంజుల, శేషన్న పాల్గొన్నారు.

మున్నూరుకాపుల మౌనదీక్ష

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి జనాభా ప్రతిపాదికన తమకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని మున్నూరు కాపు కుల స్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలకేంద్రంలోని మున్నూరుకాపు సంఘ భవనంలో ఆదివారం మౌనదీక్ష చేపట్టారు.
– మద్నూర్

డెంగ్యూతో యువకుడి మృతి

విషజ్వరంతో చిన్నారి..

రామారెడ్డి/కొత్తగూడ, ఆగస్టు 25: రాష్ట్రంలో డెంగ్యూ, విషజ్వరాల బారిన పడి ప్రజలు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. ఆదివారం డెంగ్యూతో యువ కుడు, విషజ్వరంతో చిన్నారి మృతిచెం దారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌కు చెందిన చిలుక నరేశ్(28) ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అతడికి మూడ్రోజుల క్రితం జ్వరం రావడంతో కామారెడ్డిలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్చారు. పరిస్థితి విషమించగా హైదరా బాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొం దుతూ ఆదివారం మృతిచెందాడు. మహ బూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం హనుమాన్‌తండాకు చెందిన భూక్యా రాజేందర్–సంధ్య దంపతుల కూతురు రూప(18 నెలలు)కు ఐదురోజుల క్రితం జ్వరం రావడంతో నర్సంపేటలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుం డగా మృతి చెందింది.

అమెరికాలో సూర్యాపేట జిల్లా వాసి మృతి

సూర్యాపేట, ఆగస్టు 25(ఆత్మ కూర్.ఎస్) : సూర్యాపేట జిల్లా ఆత్మ కూర్.ఎస్ మండలం పాతర్లపహాడ్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ (39) అమెరికా లోని స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ప్రవీణ్ ఐదేండ్ల క్రితం టీచర్‌గా అమెరికా వెళ్లాడు. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 8 గంటలకు ప్రవీ ణ్‌కుమార్ సమీపంలోని స్విమ్మింగ్ పూల్‌కు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో మునిగి మృతి చెందినట్టు అతడి భార్య కుటుంబ సభ్యులకు తెలిపింది.

నల్లగొండ దవాఖానలో మరో దారుణం

- డాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రసవంలోనే శిశువు మృతి!
- ప్రైవేట్‌కు తరలిస్తుండగా అడ్డగించి ప్రసవం చేసిన వైద్యులు
- డాక్టర్లు, నర్సుల నిర్లక్ష్యమేనంటూ బాధితుల ఆందోళన
- కుర్చీలో గర్భిణి ప్రసవం ఘటన మరువక ముందే..

మీడియాతో మాట్లాడుతున్న బాధితురాలు శ్రీలత భర్త రాజు

రామగిరి, ఆగస్టు 25 : నల్లగొండ జిల్లా కేంద్ర దవాఖానలో మరో దారుణ ఘటన చోటుచేసుకు న్నది. కుర్చీలో గర్భిణి ప్రసవం జరిగిన విషయం మరువకముందే వైద్యులు, సిబ్బంది నిర్వాకంతో మరో మహిళ గర్భంలోనే శిశువు మృతిచెందింది. శ్రీలత భర్త రాజు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండలం గారకుంట పాలేనికి చెందిన చెరుకుపల్లి శ్రీలతను ప్రసవం కోసం కుటుంబ సభ్యులు శుక్రవారం నల్ల గొండలోని మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తీసు కొచ్చారు. శనివారం సాయంత్రం 6 గంటల వరకు వైద్యులు పట్టించుకోకపోవడంతో ఆందో ళన చెందిన బాధితులు ప్రైవేట్ దవాఖానకు తీసు కెళ్తుండగా సిబ్బంది, డ్యూటీ డాక్టర్ అడ్డగించారు. హడావిడిగా రాత్రి ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తుండగానే మగ శిశువు గర్భంలోనే మృతిచెందింది. సకాలంలో వైద్యం అందకపోవ డంతోనే శిశువు చనిపోయినట్టు బాధితులు ఆరో పిస్తూ ఆందోళనకు దిగారు. శిశువు శరీరంపై గాయాలున్నాయని, వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందినట్టు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. గురువారం ఇదే దవాఖానలో 'కుర్చీలోనే ప్రసవం' ఘటనకు సంబంధించి అదనపు కలెక్టర్ పూర్ణచందర్ సంబంధిత డాక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దాంతో శనివారం డాక్టర్లు మూకుమ్మడిగా సెలవులు పెట్టడంతో వైద్య సేవలు కొనసాగలేదు. ఈ క్రమంలోనే శ్రీలత మాతాశిశు సంరక్షణ కేంద్రానికి రావడం.. సరైన సమయంలో వైద్యం అందక పోవడం, ఆపరేషన్ చేస్తున్న క్రమంలో శిశువు మృతి చెందడంతో ఈ దవాఖాన పేరు మరోమారు చర్చల్లోకి ఎక్కింది. రాత్రి నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, దవా ఖాన ఎదుట ధర్నాకు దిగారు.

బాలికపై బాలుడి లైంగికదాడి

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 25 : 16 ఏండ్ల బాలుడు.. 13ఏండ్ల బాలికపై లైంగిక దాడికి పాల్ప డ్డాడు. ఈ ఘటన కుమ్రంభీం జిల్లా కేంద్రంలో ఆదివారం ఆలస్యంగా వెలుగుచూసింది. డీఎస్పీ సదయ్య కథనం ప్రకారం.. ఆసిఫాబాద్‌కు చెందిన ఓ బాలుడు మత్తు పదార్థాలకు బానిసయ్యాడు. ఈ క్రమంలో ఓ బాలికతో స్నేహం చేసి ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. ఇటీవల వీడియోకాల్ చేసి నగ్నంగా కన్పిస్తూ మాట్లాడాలని కోరాడు. మొదట ఒప్పుకోని ఆ బాలిక తర్వాత అంగీకరించింది. ఆమె ఫోన్‌లో నగ్నంగా కన్పించగా స్క్రీన్ షాట్స్ తీశాడు. తరువాత ఆ ఫొటోలు చూపించి బ్లాక్‌మె యిల్ చేసి లైంగికదాడి చేశాడు. విషయం తెలుసు కున్న బాలిక తండ్రి 23న పోలీసులకు ఫిర్యాదు చేయగా, అతడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్, ఇన్ చార్జి జువెనైల్ జస్టిస్ బోర్డు ఆసిఫాబాద్ కోర్టు ఎదుట హాజరుపర్చారు.

పారిశుధ్యంపై పట్టింపేది ?

వాంకిడి,ఆగస్టు 25: కుమ్రం భీం ఆసిఫా బాద్ జిల్లా వాంకిడి మండలంలో ఇటీవల వర్షాలకు వరద నీరు పోయేందుకు సరైన డ్రైనే జీలు లేకపోవడంతో ఇండ్ల మధ్య నిలిచి ఉన్న మురుగు నీటితో పలు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో దోమలు వ్యాప్తి విపరీతంగా పెరిగిపోవడంతో మలే రియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల నివారణకు చర్యలు తీసు కోవాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదే శాలు జారీ చేసినప్పటికీ అవి క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పారిశుధ్య పనుల్లో సిబ్బంది, అధి కారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయా గ్రామస్తులు ఆగ్రహిస్తున్నారు. దోమల నివా రణకు అన్ని గ్రామాల్లో సంబంధిత గ్రామపం చాయతీ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు ఫాగింగ్ మిషన్‌ను సూమరు రూ.14వేల నుంచి, రూ.18వేలు వరకు వెచ్చించి కొను గోలు చేశారని, కానీ వాటిని వినియోగించడం లేదని గ్రామ ప్రజలు అంటున్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్‌ను

వాంకిడి :ఇంధానిలోఇండ్ల మధ్య నిల్వ ఉన్న మురుగునీటిని చూపిస్తున్న స్థానికుడు

వాంకిడిలో మురుగు కాల్వ పక్కన గడ్డి, పిచ్చి మొక్కలు

వేయడంతో దోమలను నివారించాలని ఉన్న తాధికారులు సూచిస్తూన్నా, మండల స్థాయి అధికారులు పెడచెవిన పెడుతున్నట్లు విమ ర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా పారిశుధ్యం దృష్టి సారించి, బ్లీచింగ్, స్ప్రే చేయించి, డ్రైయి నేజీల శుభ్రం, చెత్తా చెదారాన్ని తొలగించా లని, గుంతల్లో నీటి నిల్వ లేకుండా చూడా లని, దోమల నివారణకు చర్యలు తీసుకోవా లని మండల ప్రజలు కోరుతున్నారు.

పారిశుధ్య పనులు చేపట్టండి..

చెన్నూర్ రూరల్, ఆగస్టు 25: చెన్నూర్ మండలం బావురావుపేట గ్రామపంచాయతీలోని గుండయ్యప ల్లిలో పారిశుధ్యం పనులు చేపట్టకపోవ డంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని గ్రామస్తులు వాపోయారు. కాల నీలో తాగునీరు పట్టుకునే చేతి బోరు పంపు వద్ద పిచ్చి మొక్కలు మొలచి, నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెద జల్లుతుందని తెలిపారు. నీళ్లను పట్టు కోవడానికి వెళ్లాలంటే ఇబ్బంది పడు తున్నామని తెలిపారు. కాలనీ రోడ్డంతా బురదమ యంగా మారిందని, నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి లైట్లు లేక రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి బుర దరోడ్డుకు మరమ్మతులు చేపట్టి, వీధి లైట్లు ఏర్పాటు చేసి, పారిశుధ్య పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

గుండయ్యపల్లిలో చేతిపంపు చుట్టూ బురద, పిచ్చిమొక్కలు

వృథాగా మిషన్ భగీరథ నీరు

పెంచికల్‌పేట్, ఆగస్టు 25 : మండలంలోని ఎల్లూరు గ్రామం మూలమలుపు వద్ద మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ లీకేజీతో భగీరథ మంచినీరు వృథాగా పోతున్నది. గ్రామంలోని ప్రజలకు తాగునీరు అందకుండా పోతున్నది. వృథాగా పోతున్న నీటితో ప్రధాన రహదారి బురదమ యంగా మారుస్తున్నది. దాని ముందర నుంచి గ్రామపం చాయతీకి రాకపోకలు సాగిస్తున్న పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి గానీ పట్టించుకున్న పాపాన పోలేదు. భగీ రథ పైప్‌లైన్‌ను మరమ్మతులు చేసి నీరు వృథాగా పోకుండా కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మెయిన్ లైన్ నుంచి వృథా పోతున్న మిషన్ భగీరథ నీరు

స్టేడియంలోకి మురుగునీరు..క్రీడాకారులకు ఇబ్బందులు

బెల్లంపల్లి, ఆగస్టు 25 : బెల్లంపల్లిలోని తిలక్‌స్టేడియంలో ప్రవహిస్తున్న మురుగుకాలువ నీటితో క్రీడాకారులతో పాటు వాకర్స్ తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గ్రౌండ్ పక్కన ఉన్న ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాల సెప్టిక్ ట్యాంకు నీటిని మురుగుకాలువకు కలపడంతో అదీ కాస్త నిండి రోడ్డు పై ప్రవ హిస్తున్నది. ఆ మురుగునీరు కాస్తా తిలక్‌గ్రౌండ్ గోడ కింది భాగంలో రంధ్రం పడడంతో గ్రౌండ్‌లోకి వస్తున్నాయి. దీంతో ఆవరణ అంతా మురుగునీటితో నిండిపోతున్నది. రన్నింగ్, వాకింగ్ చేసేవారు ఆ చోటికి వచ్చే వరకు ముక్కు మూసుకోవాల్సి వస్తుందని వాపోయారు. మురుగునీటిపై అడుగులు పడకుండా తాత్కాలికంగా బండరాళ్లు వేసి వాటిపై నుంచి కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికా రులు మురుగునీరు గ్రౌండ్‌లోనికి రాకుండా చర్యలు తీసుకో వాలని పట్టణ ప్రజలకు కోరుతున్నారు.

మురుగునీటిపై బండరాళ్లు మీదుగా దాటుతున్న వాకర్స్

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతీలాల్

బెల్లంపల్లి, ఆగస్టు 25 :విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతీలాల్ అన్నారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణం లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను ఆర్డీవో హరికృష్ణతో కలిసి ఆకస్మికంగా సందర్శిం చారు. రిజిష్టర్లు, రికార్డులు, తరగతి గదులు, వంట శాల, ఆహార సామగ్రిని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్నాహ్న భోజనం చేశారు. ఆయన మాట్లా డుతూ విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.

రైల్వే కాలనీలోకి వరద

- నీట మునిగిన ఇళ్లు
- కాలనీవాసులకు అవస్థలు

బెల్లంపల్లి, ఆగస్టు 25 : మూడో రైల్వేలైన్ వద్ద ఏర్పాటు చేసిన గుంత కట్టను తెంపడంతో భారీగా వరద నీరు బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే కాలనీలకు చేరింది. దీంతో రైల్వే క్వార్టర్సుతో పాటు లోతట్టులో ఉన్న కొన్ని ఇండ్లు నీట మునిగాయి. ఇళ్లలోకి బెడ్ స్థాయి మునిగిపోయే అంతా వరద నీరు వచ్చి చేరింది. రెండు రోజుల నుంచి బెల్లంపల్లిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పట్టణంలోని రడగంబాల బస్తీలోని చెరువు నుంచి నీరు మూడో రైల్వే ట్రాక్ పనులు జరిగే ప్రాంతాల్లోకి చేరాయి. భారీ వర్షానికి వరదనీరు రైల్వే ట్రాక్ పక్కన గుంతలో నిండిపో యింది. ఈ క్రమంలో రైల్వే ట్రాక్‌కు వరద నీరు వెళ్లే అవకాశం ఉండడంతో రైల్వే అధికారులు అక్కడ గుంత కట్టను తెంపారు. దీంతో ఒక్కసారిగా వరద నీరు ముందు ఉన్న రైల్వే కాలనీలు, లోతట్టు ప్రాంతా లను ముంచెత్తింది. ముందు చూపు లేకుండా అధికా రులు, నిర్లక్ష్యంగా కాంట్రాక్టర్ వ్యవహరించడంతో వరద నీరు పక్కనే ఉన్న లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. దీంతో వరద నీరు ఇళ్లలోకి చేరి వస్తువులన్నీ ఒక్క సారిగా తడిచిపోయాయి. ఒక్కసారిగా జరిగిన ఈ పరిణామానికి ఆందోళన చెందిన ప్రజలు బయటకు పరుగులు తీశారు. కొందరు ఇంట్లోని వస్తువులను మరింత ఎత్తులో భద్రపరిచారు.

వరద నీటితో మునిగిన ఇల్లు

ట్రాక్ గోడను తొలగించడంతోనే....

బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో మూడో రైల్వే పనులు కొనసాగుతు న్నాయి. ఈ క్రమంలో పనులకు అడ్డుగా ఉందని ట్రాక్ పక్కన గోడను సదరు కాంట్రాక్టర్ తొలగించారు. వరద నీరు వచ్చి ఈ గోడను తాకి అక్కడే అడ్డుకునేవి. ఈ గోడను పగులగొట్టడంతోనే వరద ఇళ్లలోకి చేరినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసు కున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత సంఘటన స్థలాన్ని సందర్శించారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జేసీబీ సాయంతో వరద నీటిని తొలగించారు. సంఘటన జరిగిన తీరును బాధితు లను అడిగి తెలుసుకున్నారు. రైల్వే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే వరద నీరు ఇళ్లల్లోకి చేరిందని ఆమె ఆరోపించారు. గుంత కట్ట తెంపే ముందు కనీసం సమాచారం ఇవ్వకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు కాంట్రాక్టర్ బాధితులకు నష్టపరిహారం చెల్లించా లని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు.

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC కంగీత ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి
PRASAD'S ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనిఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్
PVR పీవిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టిజ్ ప్లెమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
SVC శివశక్తి ఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
Cineplexis సుధ - శాలిబండ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX ఫస్ట్‌నైట్‌ఫిమాల్స్ - కూడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
INOX PRISM మాల్ - గచ్చిబౌలి
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడీఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
AMB ఎఎంటి ఎ/సి - మోలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
SVC శ్రీలక్ష్మి & ఇంద్రజారేంద్ర - కర్మన్‌ఘాట్
తారకరామ - కాచిగూడ
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN పినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
ASIAN సినీఫ్లెక్స్ ఎ/సి - కొంపల్లి
AMB ఎఎంటి ఎ/సి - గచ్చిబౌలి
AMB ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MATTUR విజయలక్ష్మి - ఎల్‌బినగర్
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం
SPARSH అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
JP జెపి ఎ/సి - చందానగర్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
ముక్తాసెన్సేషన్ - ఖైరతాబాద్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
వైజయంతి ఎ/సి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అలంకార్ - లంగర్‌హౌస్
విజేత 70 ఎ/సి - బోరబండ
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ ఎ/సి - బాలాపూర్
VLS శ్రీదేవి - చిలకలగూడ
ముక్తా 35 ఎ/సి - అబిడ్స్
సాయిపూజ - సూరారం
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
స్వప్న ఎ/సి - కాటేదాన్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
గణేష్ ఎ/సి - శంషాబాద్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్

వరంగల్ జిల్లా
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పివిఆర్‌యస్2 - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
SVC మహర్షకజామాలిమేర్ - మహబూబాబాద్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
భవాని ఎ/సి - కాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
జయ డీలక్స్ ఎ/సి - పరకాల
ASIAN రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
ఖమ్మం జిల్లా
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
శ్రీసాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర - మణుగూరు
కళాంజలి ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
కరీంనగర్ జిల్లా
మమత ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తశ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
ఐమాల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
యస్.ఆర్ శ్రీనివాస - మంథని
ఏషియన్ సాయి కృష్ణ - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళీ డీలక్స్ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
నిజామాబాద్ జిల్లా
లలిత మహల్ - నిజామాబాద్
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ
మహబూబ్‌నగర్ జిల్లా
AMD తిరుమల - మహబూబ్‌నగర్
ASIAN శ్రీనివాస - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం ఎ/సి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజ
SVC వెంకటేశ్వర - ఆమన్‌గల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
రాఘవేంద్ర ఎ/సి - మక్తల్
నల్గొండ జిల్లా
SVC సంటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర ఎ/సి - మిర్యాలగూడ
సన్మ ఎ/సి - సూర్యాపేట్
తిరుమల మల్టీప్లెక్స్ - సూర్యాపేట్
ASIAN శ్రీనివాస - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
పసుంధర ఎ/సి - భువనగిరి
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ ఎ/సి - దేవరకొండ
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
సుజస ఎ/సి - చిట్యాల్
ఆదిలాబాద్ జిల్లా
సంటరాజ్ 70 - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
ASIAN శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
మహానంది ఎ/సి - లక్షెట్టిపేట
రాఘవేంద్ర ఎ/సి - జన్నారం
మెదక్ జిల్లా
సినిమ్యాక్స్ ఎ/సి - మెదక్
ASIAN బాలాజీ ఎ/సి - సిద్దిపేట్
ఎన్ సినిమాస్ (సితార) - సంగారెడ్డి
జ్యోతి ఎ/సి - సదాశివపేట్
ASIAN మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ 70 ఎ/సి - గజ్వేల్
సాయిడీలక్స్ ఎ/సి - నర్సాపూర్
రంగారెడ్డి జిల్లా
సినిమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
SVC శ్రీతిరుమల - తాండూర్
శ్రీభవాని ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ల
రాయచూరు జిల్లా
పద్మనాభ ఎ/సి - రాయచూరు
మిరజ్ సినిమాస్ - రాయచూరు
కనకదుర్గ ఎ/సి - గంగావతి
కొడాలపంగమేశ్వర - సింధనూరు
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
శివే 70 ఎ/సి - కొప్పల